RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 85 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 17 మంగళవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియమించాలి

- బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలి
- తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావం సమావేశం లో డిమాండ్



హైదరాబాద్ (ఎల్‌బినగర్) జూన్ 16 తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర శాఖ ఆవిర్భావ సమావేశం హైదరాబాదులోని ఎల్బి నగర్ లో జరిగింది ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు హాజరైనారు జూన్ 1న జరిగిన శ్రీ వైష్ణవ సేవా సమితి తెలంగాణ ఎన్నికలలో జరిగిన అక్రమాలు అవకతకలపై మరియు ఒంటెత్తు పోకడలపై సమావేశం తీవ్ర నిరసనను తెలిపింది రాష్ట్రంలో శ్రీ వైష్ణవుల సంక్షేమానికై గాను గ్రామ మండల జిల్లా స్థాయిలో సభ్యత్వాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహించుకోవాలని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సంఘం నిర్మాణానికై పటిష్టతకై రాష్ట్ర శాఖకు తెలంగాణ శ్రీ వైష్ణవ జేఏసీ కన్వీనర్ గా పీచర కృష్ణ ను, తెలంగాణ శ్రీ వైష్ణవ సంఘం కన్వీనర్ గా డింగరి రవి లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. కన్వీనర్స్ తో పాటు 20 మంది సభ్యులను వెంకటాచారి, తిరువరంగం ప్రబాకర్,రవి కిరణ్, అరుణ, పవన్ కుమార్, సిహెచ్ రమణ, కృష్ణమాచార్యులు, వామలై వాపు రంగాచార్య, డింగరి మధు తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ఆచార్యులు లక్ష్మీనాథ ఆచార్యులు రామాచార్యులు తదితర పెద్దలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకవర్గాన్ని వెంటనే నియామకం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నూతనంగా నియామకం చేసే బ్రాహ్మణ పరిషత్ పాలకమండలిలో శ్రీ వైష్ణవులకు 50 శాతం డైరెక్టర్ పదవులు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేవాదాయ శాఖలో రాష్ట్రవ్యాప్త ఆలయాలు ఆలయాల్లో సేవలందిస్తున్న అర్చక ఉద్యోగులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం పట్ల సమావేశం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ గృహాలలో శ్రీ వైష్ణవులకు అందిస్థాయిలో 10 శాతం ఇండ్లు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కన్నప్ప సినిమాలో పిలక గిలక సన్నివేశాలను తొలగించి బ్రాహ్మణ, శ్రీ వైష్ణవులకు మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని సమావేశం డిమాండ్ చేసింది.

## రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకొండీ




- పట్ట పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, సమర్పించాలి
- పులిమామిడి రైతు వేదిక క్లస్టర్ అధికారి శ్రీహారి సూచన

మహేశ్వరం జూన్ 16 (నగరనిజం) :రైతుబరోసా పథకం ప్రయోజనాలను పొందేందుకు తక్షణమే రైతులు దరఖాస్తు చేసుకోవాలని పులిమామిడి రైతు వేదిక క్లస్టర్ అధికారి శ్రీహారి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పట్టపాస్ బుక్, బ్యాంకు ఖాతా బుక్, తదితర వివరాలు వంటి అవసరమైన జిరాక్స్ పత్రాలతో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పులిమామిడి రైతు వేదికలో సంప్రదించి దరఖాస్తు ప్రక్రియను పూర్తిచేసుకోవలన్నారు.ఈ పథకం ద్వారా ప్రభుత్వ సహాయాన్ని పొందాలంటే చివరి గడువు ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేయడం అత్యవసరం అని ఆయన సూచించారు. పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళి నగర్, జైత్వారం ప్రాంత పరిధిలోని అర్హత కలిగిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాములు మృతదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి





మహేశ్వరం జూన్ 16 (నగరనిజం) :మహేశ్వరం మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజమోని రాజు తండ్రి రాజమోని రాములు అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం తుమ్మలూరు గ్రామానికి చేరుకొని రాములు మృతదేహానికి నివాళులర్పించారు. స్థానికంగా ఎంతో గౌరవం పొందిన ఆయన మరణం పట్ల ఆమె సంతాపం వ్యక్తం చేశారు.మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చిన సబితా ఇంద్రారెడ్డి వారి సేవలను స్మరించుకుంటూ సామాజికంగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి కర్రోల చంద్రయ్య జాన్ రెడ్డి మంత్రి రాజేష్ తామస్ రెడ్డి కాడేమోని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- వీధి కుక్కల నియంత్రణ కోసం స్టెరిలైజేషన్ కార్యక్రమం
- తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వాణి



మహేశ్వరం జూన్ 16 (నగరనిజం). ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ వాణి తెలిపారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమంలో భాగంగా 15 వ రోజు మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామంలో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త పై కమిషనర్ వాణి అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ వాణి మాట్లాడుతూ. పరిశుభ్రత ఆరోగ్యానికి మూలమని పారిశుధ్యం పై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు బ్లూ క్రాస్ సొసైటీ వారి సహకారంతో వీధి కుక్కల నియంత్రణకు స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ వీధుల్లో అధికంగా తిరుగుతున్న శునకాలను పట్టుకొని వైద్య పరీక్షలు నిర్వహించి స్టెరిలైజేషన్ కోసం పంపించామన్నారు. ఈ ప్రక్రియ వల్ల కుక్కల సంఖ్య నియంత్రించడమే కాకుండా ప్రజలకు హానికరమైన ఘటనలు తగ్గుతాయని కమిషనర్ రాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్ స్ఫూర్తి కే శ్రీహరి సరిత తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టొద్దు



- ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాలు

ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : ప్రజావాణి అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి..నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం రెవెన్యూ శాఖ%-% 30 , ఇతర శాఖలకు %-% 38, మొత్తం 68 దరఖస్తులు అందినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ
- అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతి

ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : సీలింగ్ భూముల రైతులందరికీ పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో సీలింగ్ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ సుదర్శన్ రెడ్డికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీలింగ్ భూముల రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబర్ 281 ఫీలింగ్ భూమిలో 125 ఎకరాలు, 125 మందికి 1991 సంవత్సరంలో పేదలకు అప్పటి ప్రభుత్వం పట్టా సర్టిఫికేట్లు ఇచ్చి 80 మందికి పాస్ బుక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ధరణి వచ్చిన తర్వాత కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. అప్పటి ప్రభుత్వం 70 ఎకరాలు పీవోటీ కింద తీసుకోవడం జరిగిందని,అర్హులైన పేదలకు పంచుతామని చెప్పి నేడు ఆ భూమిని ప్రభుత్వమే ఉంచుకోవాలని చూస్తోందన్నారు. అందుకే గత మూడు నెలలుగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీలింగ్ భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ సదస్సులో 125 మంది రైతులు పాల్గొని తమ గోడును తహశీల్దార్ కు విన్నవించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కాల ముత్యాలు, జంగయ్య, మహేష్, రాములు, బాలరాజు, రవీందర్, వెంకటేష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






నగరనిజం

17 మంగళవారం,జూన్,2025

# సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్-

• శంషాబాద్ లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి):పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేస్తోందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చెప్పారు. అర్హులైన నిరుపేదలందరూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శంషాబాద్ మండల్ పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత లబ్ధిదారులకు సోమవారం నాడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. మైలార్ దేవ్ పల్లి లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఈ మేరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకుల గ్రామానికి చెందిన జర్పుల నిర్మలకు 41 వేలు, పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన కేశంపేట రాములు కు 60 వేలు, మల్లీ కోల్ తండా ప్రాంతానికి చెందిన జటావత్ మంజులకు 22 వేల చొప్పున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా శంషాబాద్ మండలం లోని సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హబీబ్ పాషా కు 14500, దండు మంగ కు 24 వేలు, శంకరపూర్ గ్రామానికి చెందిన భీమని అనిత కు 17000 చొప్పున సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు. నేటి రోజుల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేద ప్రజలు వైద్యం చేయించుకోలేని పరిస్థితి నెలకొందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు ఆసరాగా ఉండడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో అర్హులైన నిరుపేదలందరూ వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.

• పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ - కొడిగంటి చంద్రారెడ్డి

శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని నిరుపేద ప్రజలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అండగా నిలుస్తున్నారని సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి ప్రశంసించారు. ఆపద వేళ వెంటనే స్పందిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎందరో నిరుపేదలకు ఆర్థిక సాయం ఇప్పించడంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు లబ్ధిదారుల పక్షాన ఎమ్మెల్యే ప్రకాష్ కు చంద్ర రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు గుడాల కృష్ణయ్య గౌడ్, చిన్న గోల్కొండ సహకార బ్యాంక్ చైర్మన్ దవణాకర్ గౌడ్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులు, జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌడ్ శ్రీకాంత్ గౌడ్, కాచారం మాజీ సర్పంచ్ రామ్ గోపాల్, పార్టీ నాయకులు మహేందర్ ముదిరాజ్, ఉదయ్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాం నాయక్, ప్రభాకర్ గౌడ్, శ్రీశైలం యాదవ్, నరేష్ గౌడ్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లపల్లి రోడ్డు విస్తరణ పరిధిని తగ్గించాలి

• ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు గొల్లపల్లి ప్రజల మొర

• సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి, జిట్టే సిద్ధులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన బాధితులు

• న్యాయం చేస్తానని బాధితులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా





రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి మీదుగా తలపెట్టిన రోడ్డు విస్తరణను తగ్గించాలని గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మొరపెట్టుకున్నారు. గొల్లపల్లి గ్రామం మీదుగా 100 ఫీట్ల వెడల్పుతో కాకుండా 40 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ చేపట్టాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి గొల్లపల్లి మీదుగా ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 విస్తరించాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులకు అధికారులు నోటీసులు సైతం జారీ చేశారు. దీంతో రోడ్డు విస్తరణ ను తలుచుకుని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నాడు పార్టీ సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జిట్టే సిద్ధులు ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు ఫలితంగా తమకు జీవనాధారమైన వ్యవసాయ భూములను కోల్పోయామని వారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం తమకు మిగిలిన స్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్నామని వివరించారు. అయితే గొల్లపల్లి గ్రామం మీదుగా ప్రస్తుతం ఉన్న రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో విస్తరించడానికి అధికారులు సిద్ధమవుతున్నారని వారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డును విస్తరిస్తే తాము రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 100 ఫీట్ల వెడల్పుతో కాకుండా 40 ఫీట్ల వెడల్పుతో రోడ్డును విస్తరిస్తే బాగుంటుందని కొడిగంటి చంద్రారెడ్డి, జిట్టే సిద్దులతో పాటు గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయే బాధితులకు కనీసం 500 గజాల చొప్పున ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలను మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

• బాధితులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా

దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... త్వరలోనే సంబంధిత అధికారులతో సంప్రదించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. రోడ్డు విస్తరణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని ఆయన రసూచించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు కొడిగంటి చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జిట్టే సిద్దులు, స్థానిక నాయకులు మంచాల గణేష్(కాంగ్రెస్ సీనియర్ నేత),చంద్రా చారి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, స్థానిక నేతలు వెంకటేష్ గౌడ్, వై.యాదయ్య, వై బాలయ్య, బాల్ రెడ్డి, వై ప్రవీణ్ కుమార్, బి మహేష్, కే రాజు, ఎం గౌతమ్ తదితర గొల్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు శంషాబాద్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన

• పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే






రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి): రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటిస్తారని మున్సిపల్ కమీషనర్ సుమన్ రావు తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయి, సిద్ధాంతి, శంషాబాద్, గొల్లపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించనున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని ఆయన ప్రకటించారు. అధికారులంతా తప్పనిసరిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటలో పాల్గొనాలని కమీషనర్ సుమన్ రావు సూచించారు.

# -మోడీ సారథ్యంలో దేశం దూసుకుపోతోంది - కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

• మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ప్రగతి, బృందావన్ కాలనీల్లో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

• ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని కార్పొరేటర్ తోకల పిలుపు







రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి):ప్రధానిగా నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నరేంద్ర మోడీ సారథ్యంలో మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ (ఎన్డీఏ కూటమి) ప్రభుత్వం.... దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తోందని చెప్పారు. సోమవారం నాడు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో చేపట్టిన వికసిత్ భారత్ అమృతకాలం సేవా సుపరిపాలన కార్యక్రమానికి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీ తోపాటు బృందావన్ కాలనీ లోని పలు ప్రభుత్వ పాఠశాలల వద్ద కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్ తోకల.... గడిచిన 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిందన్నారు. నరేంద్ర మోడీ చేపట్టిన అనేక ఆర్థిక సంస్కరణల ఫలితంగా భారతదేశ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒకవైపు అన్ని రంగాల్లో దేశాన్ని అభివృద్ధి పరుస్తూనే మన వైపు దేశ భద్రతా వ్యవస్థను పటిష్టవంతంగా తయారు చేశారని గుర్తు చేశారు. ఇటీవల కాశ్మీర్ లోని పెహల్గావ్ ఘటన నేపథ్యంలో భారత సైనిక శక్తిని చేసి ప్రపంచ దేశాలే నివ్వెర పోయాయని తోకల శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ పాలనలోనే భారతదేశ సురక్షితంగా ఉంటుందనే భావనతో ప్రజలు వరుసగా మూడోసారి మోడీ పాలనుకు జై కొట్టారని తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, పార్టీ సీనియర్ నేతలు జోగి రవి, రావుల భాస్కర్, సంతు గౌడ్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, కిరణ్, శంకర్, మజార్, సిహెచ్ ప్రభుదాస్, రమేష్, రాజు, స్వామి, పొప్పుట్, వెంకట్ రెడ్డి, రామారావు, శేఖర్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 కేంద్రాల నుండి ఒలంపిక్ డే రన్

• విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు

• సమీక్షా సమావేశం నిర్వహించిన జితేందర్ రెడ్డి



హైదరాబాద్ , జూన్ 16(నగరనిజం ప్రతినిధి):ఈనెల 23న జరిగే ఒలంపిక్ డే రన్ నగరంలోని 13 కేంద్రాల నుండి బయలుదేరి ఎల్ బి స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ కు చేరుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు మరియు తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు.సోమవారం తన కార్యాలయంలో ఒలంపిక్ డే రన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కన్నా ఘనంగా దాదాపు 13 కేంద్రాల నుండి ఒలంపిక్ డే రన్ ప్రారంభమవుతుందని క్రీడాకారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ ను సిద్ధం చేసి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ ఎస్ వేణుగోపాల చారి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి కోశాధికారి సతీష్ గౌడ్ పలు అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# డ్రైవర్ వైద్యానికి వెస్సో సహాయం




దర్శి, (ప్రకాశం జిల్లా) జూన్ 16 ( నగరనిజం న్యూస్ ):ప్రకాశం జిల్లా దర్శి గ్రామానికి చెందిన అప్పికట్ల మురళి(50) డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం ఆయనకు కడుపులోని ప్రేగుకు రంధ్రం ఏర్పడి, పెద్ద శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది. అప్పట్లో మూడు లక్షల రూపాయల వరకు ఖర్చవడంతో తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. ఈమధ్య మళ్లీ ఊపిరి తిత్తులలో నీరు చేరి, వాటికి రంధ్రం ఏర్పడినట్లు నిర్ధారణ కావడంతో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇప్పటివరకు బంధు మిత్రుల సహాయంతో సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు చేశారు. ప్రస్తుతం ఊపిరితిత్తులకు మరో కీలకమైన శస్త్రచికిత్స అవసరమై, మరింత ఆర్థిక సహాయం అవసరమవుతున్న తరుణంలో వెస్సో సేవా కార్యక్రమాల గురించి హైదరాబాద్ లోని తన బంధువు డాక్టర్ చెరుకూరి శ్యామ్ కుమార్ ద్వారా తెలుసుకున్న మురళి ఇపుడు జరుగబోయే శస్త్రచికిత్స కోసం ఆర్థిక సహాయం అందించమని వెస్సో ను కోరారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో మురళికి సహాయంగా 50,900/-ల రూపాయలు అందజేశారు.

# డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సుల్లో (బీఏ, బీకాం, బీఎస్సీ) చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13, 2025

హయత్ నగర్, జూన్ 16 (నగర నిజం):డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సుల్లో (బీఏ, బీకాం, బీఎస్సీ) చేరడానికి చివరి తేదీగా ఆగస్టు 13, 2025 నిబంధనగా ప్రకటించారు. హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, సహాయ కేంద్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. నర్సయ్య ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు వెబ్‌సైట్‌లో వివరణలు తెలుసుకొని, అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్మీడియెట్, తెలంగాణ ఓపెన్ స్కూల్, నేషనల్ ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, పాలిటెక్నిక్ లేదా ఐటీఐ (రెండు సంవత్సరాలు) పూర్తి చేసిన వారు నేరుగా డిగ్రీలో చేరవచ్చు.తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో కోర్సులు లభ్యమవుతాయని పేర్కొంటూ, హయత్ నగర్ పరిసర ప్రాంతాల్లో అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఇప్పటికే డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థులు కూడా అదే తేదీ వరకు తమ కోర్సు ఫీజును ఆన్లైన్లో చెల్లించవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు 73829 29771 నంబరును సంప్రదించాలని సూచించారు.

# హస్త కళల కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు



చౌటుప్పల్ జూన్ 16 (నగర నిజం) : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మినీ క్రాఫ్స్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన సౌరబ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తి యాన్వి, కొయ్యడ ప్రణయ్ కుమార్ లు సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్త కళలైనా బ్లాక్ ప్రింటింగ్ స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్ధతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఏఎస్ ల బృందం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్ లో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో ఇక్కడికి వచ్చారు.పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేకరించిన రంగులతో తయారైన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్టైల్ పార్కులో మిమి క్రాఫ్ట్ పేరుతో హస్త కళల కేంద్రాన్ని ప్రారంభించామని మరి కొందరికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ కేంద్రం వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి వారికి వివరించారు.ఈ కార్యక్రమం లో కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వరులు అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్‌లో డిగ్రీ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

హయత్ నగర్, జూన్ 16 (నగర నిజం):ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో డిగ్రీ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు డి.ఒ.ఎస్.టి వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. డి.ఒ.ఎస్.టి మూడవ దశ దరఖాస్తులకు చివరి తేదీ జూన్ 19గా ప్రకటించారు.కళాశాలలో బిఎ, బీకాం, బీఎస్సీ (ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్), బిబిఏ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం కళాశాలలో ఏర్పాటు చేసిన డి.ఒ.ఎస్.టి సహాయ కేంద్రం ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పని చేస్తుందని స్పష్టం చేశారు.వివరాలకు డి.ఒ.ఎస్.టి సహాయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి. నరసింహ (99489 85954), టెక్నికల్ అసిస్టెంట్ కె. వినయ్ కుమార్ (96663 38001) లను సంప్రదించాలని సూచించారు.

# జర్నలిస్ట్ ల పిల్లలకు పాఠశాలలలో ఫీజు రాయితీకి ఆదేశాలిచ్చిన డిఈఓ కు కృతజ్ఞతలు



- టియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు రాంరెడ్డి

చౌటుప్పల్ జూన్ 16 (నగర నిజం ) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాలలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు లో రాయితీ ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా యూనియన్ పక్షాన డీఈఓ ను కోరిన వెంటనే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఉత్తర్వులను అమలు చేయడం కోసం మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రభ చౌటుప్పల్ డివిజన్ స్టాప్ రిపోర్టర్ దోనూరు రాంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదేశాలు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను, ఇష్టానుసారంగా చేస్తున్న ఫీజుల వసూలును అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని, పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని దోనూరు రాంరెడ్డి కోరారు.

# నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం: జూన్ 16, ( నగర నిజం ప్రతినిధి):మీ ఇంటి పెద్దకొడుకుగా చెబుతున్నా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదీ . మొదటి విడతలోఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ బాధపడవద్దు. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి.ఈరోజు నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ తో కలిసి, గువ్వలగూడెంలో అంతర్గత సీసీ రోడ్లకు, కోరట్లగూడెం, ముటాపురం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తో పాటు పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలను పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించడం జరిగింది.నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు

# చిన్నపంగు అయోధ్య నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం: జూన్ 16, ( నగర నిజం బ్యూరో ): ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నపంగు అయోధ్య మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సంతాపం తెలియజేసి, వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు,చిలకల రామకృష్ణ,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మరకాల శ్రీను కుటుంబానికి నివాళులు అర్పించిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ





ఖమ్మం: జూన్ 16, ( నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం రామచంద్ర బంజారా నివాసి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరకాల శ్రీను మరణ వార్త తెలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి కొంత ఆర్థిక సాయం అందించిన డాక్టర్ కొరిక శ్రీనివాస్ దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుసుదీర్ఘకాలం దండోరా ఉద్యమంలో పనిచేసి ఈ మధ్యకాలంలో వడదెబ్బతో మరణించిన మరకాల శ్రీను మన మధ్యలో లేకపోవడం బాధాకరం వారికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరఫున ఘనమైన నివాళులు అర్పిస్తునం వారినివాసనికి ఈరోజు వెళ్లి వారి భార్య బుచ్చమ్మ కుమారుడు వెంకీ మర కాల ఆనందరావు లను పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన తెలంగాణ మాదిగా హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఈ కార్యక్రమంలో గౌరవరపు డేవిడ్ రాజు దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుక్కముడి సంపత్ జిల్లా నాయకులు ఇనగంటి శ్రీను మాదిగ తదితరులు పాల్గొన్నారు


# తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



ఖమ్మం: జూన్ 16, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి కు తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు . సకల జనులు నిస్వార్థంగా , త్యాగనిరతితో ఆరు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా , బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మీకు తెలుసు , దాదాపు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి , మలి దశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయినారు . 1300 మంది బలి దానాలకు పాల్పడ్డారు . ఇంత ఘనమైన చరిత్రను గత 10 ఏండ్ల కాలంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము ఉద్దేశ పూర్వకంగానే ఉద్యమకారులను విస్మరించింది . ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా , మానసికంగా , ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు . వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు . గత ఎన్నికల సమయములో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేస్తామని , ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పడతామని ఇచ్చిన వాగ్దానం , హామి , తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో మానసిక స్థైర్యాన్ని , ఆనందాన్ని ఇచ్చింది . తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చి ఉద్యమ కారులు ఆత్మగౌరవంతో బతకడానికి తోడ్పడాలని కోరారు . అలాగే తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ అమర వీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి , సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గోపగాని శంకర్ రావు , కె.వి కృష్ణారావు పసుపులేటి నాసరయ్య అర్వపల్లి విద్యాసాగర్ సర్దార్ హుస్సేన్ గుంటేటి వీరభద్రం పగడాల నరేందర్ రాచమళ్ళ ఉమా యాదవ్ రెడ్డి బోయిన వరలక్ష్మి సయ్యద్ అజీమ్ అర్వపల్లి సుధాకర్ , జడల వెంకటేశ్వరరావు ఫక్రుద్దీన్ బట్టు రాజేంద్ర నాయక్ షేక్ నాగుల్ మీరా సయ్యద్ బురన్ ఆసిఫ్ దరిపల్లి వీరబాబు పెళ్లూరి విజయ్ కుమార్ అల్లిక సంతోష్ కుమార్ అశోక్ సింగ్ కామని అనంతలక్ష్మి ధనలక్ష్మి తిప్పర్తి నాగమణి స్వరూప రెడ్డి పద్మ కమల యాగలక్ష్మి ఉల్లంగి పద్మ ఇనుప శ్రీనివాస్ గాలి రాము గౌడ్ సైదులు మునయ్య అంకాల ఉపేందర్ వెంకటేశ్వర్లు బానోత్ ప్రసాద్ కోరకొప్పు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .

# నిరుపేద ముస్లిం ఆడబిడ్డకు అండగా జీకేఆర్ ఫౌండేషన్


- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందించిన కోన రాజశేఖర్



జూన్ 16,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కటిక కథల్ హుస్సేన్ కుమార్తె నిధ వివాహ సందర్భంగా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరిన వెంటనే జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ స్పందించి తర్వాత సహాయంగా ఆర్థిక సహాయం అందించి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తుప్పుడు రవి,సాకలి వెంకటేష్,కురువ శివ యాదవ్,సాయిలు,నత్తి ఆంజనేయులు,సత్తిరెడ్డి,కుమ్మరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ' ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి '

- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, బట్టు శ్రీనివాస్
- ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఉన్నటువంటి బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయ గుడి నిర్మాణానికి ఆయన రూ.1 లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బేడా బుడగ జంగాల కులస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కులాలకు అతీతంగా ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మాల్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా సహాయ,సహకారాలు అందిస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనేదే తమ ధ్యేయమని అన్నారు. అనంతరం బుడగ జంగాల కులస్తులు బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం నియోజకవర్గ సేవాదళ్ ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వెంకటేష్, బుడగ జంగాల సంఘం అధ్యక్షులు కడమంచి రాజు, ఉపాధ్యక్షులు రాశి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కార్యదర్శి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నేపథ్యం కలిగిన సినిమా నా లల్లి మూవి



మొయినాబాద్ , జూన్ 16(నగర నిజం):అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే సినిమా ప్రజల ముందుకు వస్తున్నట్లు నేను నా లల్లి సీనిమా డైరెక్టర్, ప్రొడ్యూసర్ ఎన్ఎన్ఆర్ చౌదరి పేర్కొన్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్ షూటింగ్ పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. నగర శివారు మొయినాబాద్ పురపాలక పరిధిలోని ఎన్కేపల్లిలో జరుగుతున్న నేను నా లల్లి షూటింగ్ జరుగుతుండడంతో ఆయన అక్కడే విలేకరుల సమావేశంలో పాల్గోని మాట్లాడుతూ ఈ సినిమా కుటుంబ నేపథ్యం కలిగిన మూవీ అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సినిమాను ఆదర్శిస్తారనే నమ్మకం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ షూటింగ్ నగర శివారులోని చేవెళ్ల, పరిగి, వికారాబాద్ ప్రాంతాల్లో చిత్రికరించడం జరిగిందని చెప్పారు. ఈ బృందంలో తస్లీమ్, ఎన్ఎన్ఆర్ చౌదరి, పద్మ జయంతి, హేమ సుందర్, షియాజ్ షిండే, శ్రీనివాస్ చారి, మెండం శ్రీధర్, సాంబ శివరావు, నాని పండు కపిల్, రాజా, తదితరులు చిత్ర బృందం పాల్గోన్నారు.

# మేడ్చల్ మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక



మేడ్చల్ జూన్ 16 (నగర నిజం)మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో సోమవారం రోజు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిలు గా కానుకంటి వంశీ,విజయ్ వంజరి,జకట ప్రేమ్ దాస్,ఉపాధ్యక్షులుగా సర్వేశ్వర రెడ్డి,మైసరి రాజు,పెంజర్ల మల్లేష్ యాదవ్,కోశాధికారిగా తాళ్ళపల్లి ఉపేందర్ గుప్త,కార్యదర్శులుగా బండి విష్ణు గౌడ్,బొక్క సురేందర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా దోసడీ రామచంద్ర రెడ్డి,దగ్గు రాజు,డీ.సాయి,వెంకటేష్ ముదిరాజ్,నవీన్,సాటి వేంకట శ్రీనివాస్ వంజరి,జకట బాలకృష్ణ ,శ్రీపాల్ రెడ్డి, నర్సింగ్, దశరథ, శోభా రెడ్డి ,పద్మాక్షి ,శ్రీమాన్, గౌతమ్ ను ఎన్నుకోవడం జరిగింది

# మంత్రి శ్రీహరిని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖతోపాటు మత్స్యశాఖ, క్రీడలు యువజన విభాగం మంత్రిగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... మంత్రి శ్రీహరి ముదిరాజ్ కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ క్యాబినెట్ లో వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రిగా అవకాశం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.



# దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

- 16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుంది
- ఇది నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుంది
- బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగాబిజెపి పోటి
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?
- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు
- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్నాం.
- నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు వస్తే, అందరూ స్వాగతం పలుకుతారు.
- కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి.కిషన్ రెడ్డి





హైదరాబాద్ జూన్ 16 (నగరనిజం న్యూస్ ) దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని,16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుందని సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి తెలిపారు.ఇది నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుందన్నారు. సోమవారం సాయంత్రం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మార్టడుతూ.జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారు.ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుంది.ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోంది.స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి, బీసీ జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడం కోసం.. పార్టీ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిగా విజయవంతమవుతున్నాయి.జూన్ 8-18 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు ప్రజలు స్వాగతం కుతున్నారు.తెలంగాణలో స్థానిక సంస్థల (పంచాయతీరాజ్, మున్సిపల్) ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.షెడ్యూల్ ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు ఇప్పటికే జరగాల్సి ఉందన్నారు.. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది చాలా ఆలస్యం అయింది. కాంగ్రెస్ పార్టీ 42% బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో హామీ ఇచ్చింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు..బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొంటుంది, అన్ని స్థానాల్లో కూడా స్వతంత్రంగా పోటీ చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను ప్రోత్సహిస్తాం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో వెయ్యి మంది యువత ముందుకు రావాలని కటించారు.ఆ రకంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతను ప్రోత్సహించే విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో వతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పోటీచేస్తుంది.ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రకటించిన తర్వాత.. దానిపై బిజెపి పోలింగ్ బూత్ కమిటీల నుంచి మొదలు స్టేట్ పార్టీ వరకు అన్ని రకాల నిర్ణయం తీసుకుంటుంది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యం యింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది.మాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితి లేదు. వీధిలైట్లు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ పర్యవేక్షణ లేదు.గత పదేళ్లుగా నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు 15వ ఫైనాన్స్ ఆధారంగా నిధులు ఇస్తోంది. మన్రేగా నిధులు కూడా కేంద్రమే ఇస్తోంది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు.రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి గత బీఆర్ఎస్ పాలనలో, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఖర్చు పెట్టలేదు.పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచుల లేమి కారణంగా ఈరోజు పాలన మరింతగా అటకెక్కింది.రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని డిమాండ్ చేసారు .కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనంతో ఎన్నికలను వాయిదా వేయడం సరికాదు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిబింబంగా ఉంటాయి.కానీ, మన రాష్ట్రంలో ప్రతిసారి ఒక తతంగంలా స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీజేపీ తరఫున రాష్ట్ర హైకోర్టుకు కూడా వెళ్లాం.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రజావ్యతిరేక చర్యలపై సీబీఐ విచారణ జరపాలని సుద్దపూసలా మాట్లాడుతూ ఉత్తరం రాసింది. మరి ఇప్పుడు ఆ మాటలు ఎటిపోయాయి?ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?గతంలో ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.చివరకు నాతో పాటు బీజేపీ ఆఫీసులో పనిచేసే సిబ్బంది, బీజేపీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొనడం జరిగింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగేలా, దోషులకు శిక్షపడేలా సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర న్యాయస్థానం ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరఫున పిటిషన్ వేశాం. అందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం.బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు..పీఎఫ్ఆర్ (ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్) ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉంది.బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఇచ్చింది.జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న గైడ్‌లైన్లు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుంది.సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది.ఇంతవరకు ఎవరికీ అన్యాయం జరగలేదు, జరిగే అవకాశం లేదు. తెలంగాణ రాష్ట్రం తరఫున రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలి.కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్రమంత్రులు ఏం చేస్తున్నారు అంటూ విమర్శలు చేయడం సరికాదు. బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదు.రెండు రాష్ట్రాలు %-% నీటి పంపకాలు, వరద జలాల విషయంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండా ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి పరిష్కారం చేయడం జరుగుతుంది.ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదు. ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే విషయంలో, రాష్ట్రానికి న్యాయం జరగేలా చర్యలు తీసుకునేలా కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇంతకుముందు డిమాండ్ చేశాను.కావున ఈ విషయంలో ఉత్తరం రాయడంతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ద్వారా ఏపీ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడేలా ఇనిషియేటివ్ తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించుకోవాలి.గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ %-%"రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. భేషజాలు లేవు. బేసిన్ల గొడవ లేదు. అపోహలు లేవు. వివాదాలు అక్కర్లేదు. వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము" అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా ఆలోచించరు. ప్రజలు నమ్మి మాకు ఓటేశారు. వారికి మేలు చేయడమే మా బాధ్యత. రెండు రాష్ట్రాలు కలిసి నడిచినప్పుడే ప్రగతి సాధ్యమవుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి అనేక విషయాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పూర్తి అవగాహనతో, పరిస్థితిని సంపూర్ణంగా అర్థం చేసుకుంటూ, రెండు రాష్ట్రాల ప్రజలే మనవారన్న భావనతో ముందుకు సాగాలని కేసీఆర్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ముఖ్యమంత్రులు కలిసి పాల్గొనడం మంచి సంకేతాన్ని ఇచ్చిందని అప్పట్లో కేసీఆర్ చెప్పారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగాలి.గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకుపోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉండిపోయి స్పందించలేదు.కానీ ప్రతీదానికీ బీజేపీని విమర్శించడం కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలకు అలవాటుగా మారింది. ప్రజలకు న్యాయం చేయకుండా, చేతులు దులుపుకునేలా, అవతలి వారిపై రాళ్లు వేస్తూ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం ఈ రెండు పార్టీలూ స్తున్నాయి.ఇప్పటికైనా అందరం కలిసి, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో గత మార్గదర్శకాలను నుసరించాలి.కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగింది. ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులే అప్పుడే చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లు రావడంతో ఆ అనుమానాలు వాస్తవమేనని నిరూపితమైంది.బీజేపీ స్టాండ్ ఎప్పటిలానే స్పష్టంగా ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం. ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నాం.గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారి స్టాండ్ ను మార్చుకుంది.నక్సలైట్ల హింస ద్వారా, రక్తపాతం ద్వారా, తుపాకీ గొట్టం ద్వారా సమాజంలో మార్పు రాదు.గతంలో అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, పోలీస్ అధికారులు, నక్సలైట్లు కాల్పులు, ఎన్‌కౌంటర్లలో చనిపోయారు.ఇప్పటికైనా నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు రావాలి. నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు వస్తే, అందరూ స్వాగతం పలుకుతారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అనేక పోరాటాలు యవచ్చు.'ఎలిమినేషన్' అనే పేరుతో హింసను కొనసాగించడమంటే అది సమంజసం కాదు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలు బిజెపి ఆఫీసులో తయారు చేస్తున్నారనే బీఆర్ఎస్ విమర్శలు వాస్తవ విరుద్ధమైనవి.రానున్న రోజుల్లో బిజెపి ని అడ్డుకోవాలని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావొద్దని కాంగ్రెస్ హైకమాండ్‌కేసీఆర్ కుటుంబం కలసి చేసుకున్న ఒప్పందం ప్రకారమే బీఆర్ఎస్‌కాంగ్రెస్ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్‌బీఆర్ఎస్ పార్టీలు దూప్ ఫైటింగ్ చేస్తున్నాయి."నువ్వు కొట్టినట్లు చెయ్, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లు వ్యవహరిస్తున్నాయి.ఈ రెండు పార్టీల నిజ స్వరూపాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారు.మెడికల్ కాలేజీలకు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం గత ముఖ్యమంత్రికి ప్రొఫార్మా పంపింది.అయితే ప్రొఫార్మా నింపకుండా దరఖాస్తు చేయలేదు.కేంద్ర ప్రభుత్వం వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఆయా రాష్ట్రాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది.కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో దరఖాస్తు చేయలేదు.ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు తెలంగాణకు ఇవ్వలేదంటూ విమర్శిస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీలలో, ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు. కనీస వసతులు లేకుండా వైద్య విద్యార్థులకు విద్య ఎలా అందుబాటులోకి స్తుంది?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల్లో కనీసం కొత్త కుర్చీలు, బెంచీలు దాకల్పించలేదు.సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిని అనేక సంవత్సరాలుగా పర్యవేక్షణ చేస్తున్నం. ఇటీవలే ఈ హాస్పిటల్ కు 'బెస్ట్ హాస్పిటల్' అవార్డు వచ్చింది.ఈఎస్ఐ ఆసుపత్రులకు ఇప్పుడు గాంధీ ఆసుపత్రికన్నా ఎక్కువగా ఓపీ పేషెంట్లు వస్తున్నారు. అద్భుతమైన సౌకర్యాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.

# భూభారతి చట్టంకు ప్రాధాన్యతనిస్తూ రైతుల సమస్యలు పరిష్కరించాలి ... జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.



మెదక్ బ్యూరో/ నగర నిజం: సంగారెడ్డి జిల్లా.కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భముగా కొండాపూర్ మండలంలో ఇటీవల నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ను , రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించిన భూ సమస్యలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు భూభారతి చట్టం 2025 కు ప్రాధాన్యతనిస్తూ, వారి భూమి సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి ,తహసీల్దార్ అశోక్ ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

# జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల తీరు పై భారత ప్రభుత్వ డైరెక్టర్ శివశంకర్‌తో చర్చించిన జిల్లా కలెక్టర్ కె హేమావతి.



మెదక్ బ్యూరో/నగర నిజం: సిద్దిపేట 16 జూన్ 2025.జిల్లాలో ఈరోజు, రేపు, ఎల్లుండి 3 రోజుల పాటు పనుల పరిశీలనలో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వ డైరెక్టర్ శివ శంకర్ నేతృత్వంలోని బృందం కుకునూరు పల్లి మండలంలోని ముద్దాపూర్, కుకునూరుపల్లి మరియు కొండపాక గ్రామంలో లలో పర్యటించి ముద్దాపూర్ లో ఫిష్ పాండ్, కుకునూర్ పల్లి లో భూమి చదును పనులు, కొండపాకలో భూమి చదును మరియు మొరం రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మినర్వా హెూటల్ లో జిల్లా కలెక్టర్ కే. హైమావతి తో జిల్లాలో పర్యటించిన సందర్భంగా పరిశీలించిన నరేగా ద్వారా చేపట్టిన వివిధ పనుల ప్రగతి పై చర్చించారు. ఈరోజు పరిశీలించిన పనులు సంతృప్తికరంగా ఉన్నాయని పనులన్నీ కూడా ప్రయోజనకరంగా ఉంటాయని ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేర్యాల పెయింటింగ్స్ ను జిల్లా కలెక్టర్ ఎన్ఆర్ఈజీఎస్ డైరెక్టర్ కు అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు ఉన్నారు.

# మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్.




మెదక్ బ్యూరో /నగర నిజం, 16 జూన్ -2025..కార్యక్రమం మెదక్ జిల్లా లోని 10 మండలాల్లో గల 15 గిరిజన గ్రామ పంచాయతీలలో 17 హ్యాబిటేషన్లలో గిరిజనుల సమస్యలు పరిష్కరించుటకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ కార్యక్రమం లో భాగంగా.. ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భవ,ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ మొదలగునవి లేని వారికి సమకూర్చుకొనుటకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ, జిల్లా పరిషత్ సంబంధిత అధికారుల సమన్వయంతో సమావేశాల ద్వారా చర్చించుకుని ప్రణాళికలు ద్వారా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.



మెదక్ బ్యూరో/. నగర నిజం 16.06.2025ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 18 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.. డి. వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్. తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# వనపర్తి పట్టణ పీర్లగుట్టలో పూరిగుడిసె ఉన్న నిరుపేద కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని

- జిల్లా కలెక్టర్- ఎమ్మెల్యే లకు విజ్ఞప్తి
- సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 15 వనపర్తి పట్టణం పీర్లగుట్ట తిరుమలకాలని ఆరో వార్డులో చాటలు, బుట్టిలు, పోరకలు అల్లుతూ జీవనం కొనసాగించే నిరుపేద ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాలమ్మ కి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సామాజిక కార్యకర్త ఆరో వార్డు యువ నాయకుడు గౌనికాడి యాదయ్య కోరారు. ఈ నిరుపేద కుటుంబం ఇదే గుడిసెలో సుమారు 30 సంవత్సరాలుగా ఉంటున్నారు.ఇ గుడిసెలో భర్త తో పాటు ఇద్దరు కుమారులతో కలసి ఉంటుంది. ఏ ఒక్క రాజకీయ నాయకుడు కూడా ఇప్పటివరకు ఈ కుటుంబం గురించి పట్టించుకున్న నాధుడే లేడు. ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు వచ్చి వీరి ఇంటిదగ్గర భోజనం చేసి ఫోటోలు దిగి వెళ్ళాడు గానీ ఈనాటి వరకు అతను కూడా పట్టించుకోలేదు. కనుక గౌరవ వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘరెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి పట్టణంలోని ఆరో వార్డు పీర్లగుట్ట లో పూరి గుడిసెలో నివసించే బాలమ్మకి ఇందిరమ్మ ఇంటికి పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించి ఆమెకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య కోరాడు.ఇ నిరుపేద మహిళ పరిస్థితి చూసి చలించిపోయి కాలనీకి చెందిన మహిళలు కూడా బాలమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి... సీఎం రేవంత్ రెడ్డి

- సంవత్సరన్నర కాలంలో రైతులు సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం
- 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ
- రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు
- రైతుల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలు
- రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమానికి మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- లాభ సాటి పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలి : సీఎం రేవంత్ రెడ్డి





మెదక్ బ్యూరో/ నగర నిజం: జూన్ 16 ఈ కార్యక్రమానికి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ పొడిచాన్పల్లి రైతు వేదిక నుంచి హాజరయ్యారు.ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని , మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు.గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు.రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు .సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాళ్ల సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1199 కోట్ల, రైతు బీమా క్రింద 2182 కోట్ల రూపాయల, 200 కోట్ల పంట నష్ట పరిహారం, 16, 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం మొత్తం 70 వేల కోట్ల ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన కోటి 49 లక్షల 39 వేల 112 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్, వైయస్సార్ హయాం లో దేశం మొత్తం మీద 70 వేల కోట్ల రుణమాఫీ చేస్తే, 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తుంది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు. ఉచిత విద్యుత్తు ,నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు.

# మార్పు అభివృద్ధికి మలుపు

- స్వచ్ఛతపై తొలి అడుగు
- స్వచ్ఛతపై ప్రజలకు అవగాహనా కల్పించిన
- మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి






నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 16:వంద రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని వార్డు 27లో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. మార్పు అభివృద్ధికి మలుపు అని,స్వచ్ఛతపై తొలి అడుగు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, తడి పొడి చెత్త , హానికర చెత్త తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి ప్రజలకి అవగాహనా కల్పించారు. మరొకవైపు.. వీధి కుక్కల ప్రవర్తన వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర వాటిపై అవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ టిఎంసి రాజేంద్రప్రసాద్, ఆఫీసర్ గోపాల్, ఆర్పీలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, జవాన్ అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేస్తాం... వ్యవసాయాన్ని పండుగ చేస్తాం -సీఎం రేవంత్ రెడ్డి

- రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీలో రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- బటన్ నొక్కి రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి











రాజేంద్రనగర్, జూన్ 16(నగరనిజం ప్రతినిధి):రైతును రాజును చేయడం, వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ వస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో బటన్ నొక్కి రైతు భరోసా నిధులను విడుదల చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సోమవారం నాడు రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.... కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని ప్రకటించారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి పోయిందని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే ఎన్నికల సందర్భంగా రైతుల కోసం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ వస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల లోపు రైతుల రుణమాఫీ చేసి చూపించామని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పంట పెట్టుబడికి సంబంధించి రైతు భరోసా విధులు చెల్లించి తీరుతామని ఆయన భరోసా ఇచ్చారు. అయితే గత పాలకుల మాదిరిగా కాకుండా రైతులు వ్యవసాయం చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతు భరోసాకు సంబంధించి నిధులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి.... రాబోయే వారం రోజుల్లో సుమారు 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయని స్పష్టం చేశారు. రైతు భరోసా విషయంలో అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న సీఎం....ఎకరాలతో సంబంధం లేకుండా పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.గడిచిన 18 మాసాలలో సుమారు లక్ష కోట్లు రైతుల కోసం ఖర్చు చేసినట్లు ఆయన వెల్లడించారు. రైతులు ఏ పంట పండించినా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వ్యవసాయాన్ని పండుగ లా మార్చి రైతును రాజును చేయడమే తమ లక్ష్యం అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. మరోవైపు రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రైతుల మద్దతు లేనిది ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని ఆయన అభిప్రాయపడ్డాడు. 10 ఏళ్లు అధికారం అనుభవించిన నాయకులు మళ్లీ అధికారం కోసం బట్టలు చించుకుంటున్నారని, ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా సరే పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించేది కాంగ్రెస్ పార్టీయని రేవంత్ రెడ్డి విశ్వాసం ప్రకటించారు.

**కాంగ్రెస్ రైతు పక్షపాతి -భట్టి విక్రమార్క**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చెప్పారు. గత కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి కూడా రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వలేదని, గడిచిన ఏడాదిన్నెలలో తమ ప్రభుత్వం 270 కోట్ల మేర నష్టపరిహారం చెల్లించడం జరిగిందని భట్టి విక్రమార్క వివరించారు.వ్యవసాయం తోపాటు ఉచిత విద్యుత్తు అది అంశానికి కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని అనుబంధం ఉందని ఆయన గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే రైతుల కోసం ఉచిత విద్యుత్ ను అందించిన విషయాన్ని ఎవరూ మర్చిపోరాదని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ప్రభుత్వం 2.349 కోట్ల మేర రైతు భరోసా నిధులు విడుదల చేసిన నేపథ్యంలో 2 ఎకరాల లోపు ఉన్న దాదాపు 41 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరబోతోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ముదిరాజ్,గడ్డం వివేక్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రకాష్ గౌడ్, కోదండ రెడ్డి సహా పలువురు ఐఏఎస్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు,పాటలు,చిత్రలేఖనం ఎందులో ఇష్టం ఉందో గుర్తిస్తే ప్రావీణ్యత సాధిస్తారు

- మంచి అలవాట్లు విద్యార్థుల జీవన శైలిలో చేర్చాలి
- అక్షరాస్యతలో ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉన్నాము మొదటి స్థానానికి తెద్దాం
- మంచి నాణ్యమైన, విలువలు పెంచే ఉన్నతమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి
- కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు.
- టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య





మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్: విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు,పాటలు,చిత్రలేఖనం ఎందులో ఇష్టం ఉందో గుర్తిస్తే అందులో ప్రావీణ్యత సాధించి గణనీయమైన స్థాయిలో మార్పు వస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్య అన్నారు. సోమవారం తూప్రాన్ లో బడి బాటలో భాగంగా మొదటగా పుట్టకోట లో ఉన్న ప్రాథమిక పాఠశాల లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీకి హెడ్మాస్టర్ పట్లోరి లక్ష్మణ్, ఉపాధ్యాయులు రజినీ రెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ పట్లోరి లక్ష్మణ్ అధ్యక్షతన క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఇటీవల డాక్టరేట్ అవార్డ్ పొందిన సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ గారిని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని తద్వారా ఉపాధ్యాయులకు సార్థకత లభిస్తుందన్నారు. అలాగే మంచి అలవాట్లు విద్యార్థుల జీవన శైలిలో చేర్చాలన్నారు. అక్షరాస్యతలో ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉన్నాము కాబట్టి మొదటి స్థానానికి తేవడానికి వంద శాతం అక్షరాశ్యత సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక అమలు జరుగుతుందన్నారు.మంచి నాణ్యమైన, విలువలు పెంచే ఉన్నతమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు విశేష కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే కావలసిన రంగాన్ని ఎంచుకోవాలని క్రీడారంగంలో మంచి భవిష్యత్తు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఇంటింటికి తిరిగి చేర్పించాలని. ఎన్రోల్మెంట్ చేసుకోవాలని సూచించారు. అనంతరం డి.ఈ.ఓ రాధాకృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఇందుకు ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు కృషి అనితరమని అన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి మంచి ప్రోత్సాహం అందించినట్లు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పార్వతి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ కార్పోరేట్ పాఠశాలలో అందని నాణ్యమైన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే లభిస్తుందని తెలిపారు. ఆర్థికంగా లేని వారు గాని, భోజనం లభిస్తుందని, ఉచిత పుస్తకాలు వస్తాయని, డ్రెస్ వస్తుందని వచ్చే కంటే ఎక్కడ దొరకని నాణ్యమైన ఉత్తమ విద్య కోసం ప్రభుత్వ పాఠశాలకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు తమ సమస్యలను బుక్లెట్ రూపంలో ఎమ్మెల్సీకి అందించారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ, ఆపస్ ఉపాధ్యాయ సంఘా నాయకులు, బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాలుదాస్ మల్లేష్ గౌడ్, బిజెపి తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, తాటి విట్టల్, జమాల్పూర్ నర్సోజి, మహేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య, సాయిబాబాగౌడ్ మన్నె సాయి ముదిరాజ్ , మధుసూదన్, పోతరాజు శరత్, నవీన్, అర్.ఎస్.ఎస్ నాయకులు ఏపూరి రాజు బయ్యా, శ్రీ సరస్వతీ ట్రస్ట్ వైస్ చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## తేనేటి విందులో పాల్గొన్న..

- ఇండియన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 16:::::బివిజి పౌండేషన్ వ్యవస్థాపకులు, బాలాజీ మల్టిస్పేషాలిటి హాస్పిటల్ యజమాని డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు.. ఇండియన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ వారి ఇంటికి హాజరై తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.డాక్టర్ సంపత్ కుమార్, వారి కుటుంబ సభ్యులు, జీఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముజీబ్ ఖాన్, తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో పాల్గొని వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే

- వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు
- ఎమ్మెల్యే మెగా రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 15 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి జిల్లా సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించిన వనపర్తి జిల్లా కలెక్టర్ గారి తో పాటు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా వినతులను స్వీకరించారుప్రజావాణికి వచ్చే ప్రజా వినుతులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిజమైన లబ్ధిదారులను గుర్తించి పథకాల ఫలాలను అందించేందుకు కృషి చేయాలి అన్నారుఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, గృహ జ్యోతి, లాంటి పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు అందరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు

## జన సురక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన

- బిజెపి యువ నాయకులు శివసాగర్






వనపర్తి జిల్లా:: నగర నిజం జూన్ 15 మదనాపూర్ మండలం కోనూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి నాయకులు శివసాగర్ మాట్లాడుతూ చదువుకునే పిల్లలు మంచిగా స్కూల్ కి వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నేర్చుకొని మంచి మార్గం లో నడవాలని,అబద్దాలు అడకూడదు అని,ఉన్నత స్థాయికి వెళ్లాలని,అన్ని దానాల్లో కన్నా విద్యా దానం గొప్పదని,మంచిగా చదువుకొని మనల్ని కన్న తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు తీసుకొని రావలని,నేటి బలలే రేపటి పౌరులని అది నిజం చేయాలని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయిని రాములు మహేష్ పుట్ట మొగిలిన్న రతన లాల్ వెంకటేష్, శేఖర్, శివ మహేష్ , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజుకుమార్, తాండూరు డివిజన్ కార్యదర్శి శ్రీధర్




నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 16::అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ.. వికారాబాద్ జిల్లా తాండూరు విద్యాధికారి వెంకటయ్య గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. తాండూర్ లో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నాయని. . పాఠశాలలోనే అధిక ధరలకు పుస్తకాలు, బట్టలు , బెల్ట్ ,బూట్లు అన్ని వస్తువులను అమ్ముతూ పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని అన్నారు. వాటిని కూడా వారు చెప్పిన రేటుకే తమ దగ్గరే కొనాలని ఆంక్షలు పెడు తున్నారని తెలిపారు. మరో వైపు.. సిబిఎస్సి సెలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం తెచ్చి అమలు చేయాలని , అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసే పాఠశాలపై కఠిన చర్యలు తీసుకొని వాటి అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు మోహన్ ఉన్నారు.

## భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్




ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని బొంగులూర్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భూభారతి చట్టం ద్వారా విచారణ జరిపి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అధికారులు గ్రామాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బొంగులూర్ తాజా మాజీ కౌన్సిలర్ మర్రి అర్చన రాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ముస్తఫ హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, వార్డు ఆఫీసర్ విష్ణు, శ్రీనివాస్, వీఆర్ఎ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇబ్రహీంపట్నం ఖాల్సాలో రెవెన్యూ సదస్సు

ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : నేడు మంగళవారం ఇబ్రహీంపట్నం ఖాల్సాలో భూ రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నేడు ఇబ్రహీంపట్నం ఖాల్సా రెవిన్యూకు సంబంధించి భూ భారతి సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున చర్లపటేల్ గూడ, ఉప్పరిగూడ, కర్ణాగుడ గ్రామ పంచాయతీల, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల ఖాల్సా రెవిన్యూలో భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. భూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

## బాలిక అదృశ్యం.. కేసు నమోదు



ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : బాలిక అదృశ్యమైన సంఘటన ఆదిభట్ల పోలీస్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, కూర్మల్ గూడలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన కోవటి యశస్వినీ (18), 9వ తరగతి వరకు చదివి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నది. ఆదివారం యశస్వినీ ఇంట్లో వదిలి, తల్లిదండ్రులు ఫంక్షన్ కి వెళ్ళారు. తిరిగి అర్ధరాత్రి 12.30 గంటలకు వచ్చి చూడగా అమ్మాయి ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అమ్మాయి ఎత్తు: 5 అడుగులు, తెలుపు రంగు, తెలుగు, హింది భాషలు మాట్లాడగలదు. ఆచూకీ తెలిసిన వారు ఆదిభట్ల పోలీసు స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

## కప్పపహాడ్ గ్రామానికి బస్సులను యధావిధిగా నడపాలి : సీపీఐ(ఎం)



ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామానికి ఆర్టీసీ బస్సులను యదావిధిగా నడపాలని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు కప్పపహాడ్ సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామానికి సరిపడ బస్సులు లేక విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి బస్సులు లేక విద్యార్థులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రహిస్తున్నారని అన్నారు. విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్ళలేకపోతున్నారని వాపోయారు. విద్యార్థుల సంఖ్యకనుగూణంగా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. గతంలో నడిపిన బస్సులను మళ్ళీ యదావిధిగా కొనసాగించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో డిపో ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పల్లపు విఘ్నేష్, మద్దెల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ' వాకిటి శ్రీహరికి ' సత్కారం



ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధన శాఖ, పాడి పరిశ్రమ, మత్స్యకార శాఖలు, క్రీడల శాఖ మంత్రిగా నూతనంగా నియమితులైన వాకిటి శ్రీహరిని సచివాలయంలో తమ యొక్క ఛాంబర్ లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, టీజీకాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్ప గుచ్చాల్లాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. మంత్రిని సత్కరించిన వారిలో తదితరులున్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లు వెంటనే అప్పగించాలి

- నిరుపేదలను ఇబ్బందులకు గురి చేయొద్దు
- స్పష్టమైన ప్రకటన చేసేంత వరకు కదిలేదు లేదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.యాదయ్య
- లింగంపల్లి గేట్ వద్ద సీపీఐ(ఎం), బీఆర్ఎస్ నాయకుల ధర్నా



ఇబ్రహీంపట్నం, జూన్ 16 ( నగరనిజం ) : డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంచాల మండలం లింగంపల్లి గేట్ వద్ద సీపీఐ(ఎం), బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యాదయ్య మాట్లాడుతూ.. మంచాల, నోముల, లింగంపల్లి గ్రామాలకు చెందిన నిరుపేదలను గత ఏడాదిన్నర క్రితమే డబుల్ బెడ్రూం లబ్ధిదారులుగా గుర్తించారన్నారు. నేటికి వాళ్లకు ఇళ్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఇళ్లల్లో విద్యుత్, ప్లంబింగ్, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇళ్ళు ఇవ్వకుండా కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకునే ముచ్చటే లేదన్నారు. అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోతే లబ్ధిదారులే స్వయంగా ఇళ్లల్లోకి పోతారని హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ వెంకటప్రసాద్ అక్కడకు చేరుకొని.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. స్పష్టమైన తేదీ ప్రకటించే వరకు కదిలేది లేదని నేతలు భీష్మించారు. దీంతో ఉన్నతాధికారులతో మాట్లాడి తహసీల్దార్ ఈ నెల 23న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, బుగ్గరాములు, కృష్ణ, జగన్, ఆర్.జంగయ్య, బాలరాజ్, బీఆర్ఎస్ నాయకులు పరమేష్, మహేందర్, కరుణాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్



**ఇబ్రహీంపట్నం / నగరనిజంరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్న కుమార్. తన పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకానికి సహకరించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రైవేట్ పాఠశాలల నయా దందా

- సీబీఎస్ఈ స్టాండర్డ్ మెయింటెనెన్స్ పేరుతో నిలువు దోపిడీ
- అటువైపు తొంగి చూడని విద్యాశాఖ అధికారులు
- విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యులు










మేడ్చల్ జూన్ 16 (నగరనిజం): మేడ్చల్ విద్యా వనరుల శాఖ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో నయా దందా నడుస్తోంది. సీబీఎస్ఈ సిలబస్ పేరుతో యాజమాన్యాలు డబుల్ ఫీజులు వసూలు చేస్తూ మోసం చేస్తున్నాయి. వాస్తవానికి కొన్ని పాఠశాలలకు మాత్రమే సీబీఎస్ఈ అనుమతుల ఉన్నా చాలా వరకు అదే స్టాండెడ్ మెయింటెన్స్ పేరుతో దోపిడీ చేస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు మిన్నకుండి పోవడంతో తల్లిదండ్రులు మోసపోతున్నారు.

**తల్లిదండ్రులను మోసం**

మేడ్చల్ విద్యా వనరుల శాఖ పరిధిలో కొన్ని పాఠశాలలకు మినహా ఏ స్కూల్‌కి కేంద్ర ప్రభుత్వం నుంచి సీబీఎస్ఈ సిలబస్ చెప్పే అధికారిక అనుమతులు లేవు. కానీ కొన్ని ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు సీబీఎస్ఈ సిలబస్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. అధికారికంగా సీబీఎస్ఈ సిలబస్ అనుమతులతో పాటలు బోధిస్తే లక్షల్లో ఫీజులు కట్టాల్సి ఉంటుంది. అంత డబ్బు మీరు కట్టలేరు. కావున మేము మీకోసం మీ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తక్కువ ఫీజుకే సీబీఎస్ఈ సిలబస్ స్థాయిలో స్టాండెడ్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కర్కులంతో పాటు అదనంగా సీబీఎస్ఈ సిలబస్‌కు సంబంధించిన పుస్తకాలతో మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతున్నారు.

**విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరిట నిలువు న దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యులు**

ఇతర స్కూళ్లలో నర్సరీకి రూ.12 వేల నుంచి రూ.19 వేల వరకు ఫీజులు వసూలు చేస్తుంటే, సీబీఎస్ఈ సిలబస్ పేరుతో జిల్లాలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ ఏకంగా రూ.30 వేల నుంచి రూ.40వేలు అంతకు మించి డబుల్ ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ ఫీజులు కాస్త పదో తరగతికి వచ్చే సరికి రూ.60 వేల నుంచి రూ.70వేలు పెరుగుతుండడంతో పేద మధ్య తరగతి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. ఇదిలా ఉంటే సీబీఎస్ఈ సిలబస్ కు అనుమతులు లేకపోయినా ఆ స్థాయిలో రిసిప్టులు ఇచ్చి మరీ ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని కొందరు అధికారులు, ఎక్కువ ఫీజులు ఉన్న స్కూళ్లలో పిల్లలను జాయిన్ చేయడం తల్లిదండ్రుల తప్పు మేము అక్కడికి వెళ్లమని చెప్పలేదు కదా అంటూ తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజుల వసూలుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నూతనోత్సాహం నింపిన దంపతుల సన్మాన కార్యక్రమం



మలక్పేట్/నగర నిజం: వీరశైవ సమాజమముల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన దంపతుల సన్మానం సమాజంలో కొత్త ఒరవడిని సృష్టించిందనడం అతిశయోక్తి కాదు. వాగర్థావివ సంపృక్తౌ... యని మహాకవి కాళీదాసు ఆదిదంపతులు కీర్తిస్తూ నేటి దంపతుల మరియు వారి అన్యోన్యత, ఔనత్యాన్ని తెలుసుకొనే గొప్ప సందేశాన్ని తెలియజేసాడు. అదేవిధంగా సతిపతులొకట్టై చేసిన భక్తి హితముగానొప్పె శివునికి అని శరణుల వచనోక్తి. సభా.. సభావేదిక రోటిన్ గా అనగా స్వాములు, రాజకీయ నాయకులు సంఘ నాయకులు కాకుండా కేవలం దంపతుల కొరకు మాత్రమే సభావేదిక ఏర్పాటు చేయడం నిజంగా ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లైంది. దంపతులు కూడా వారి వారి వివాహ మధుర ఘట్టాలను మరోసారి నెమరేసుకున్నారు. ఆ మధురస్మృతులను పదుగురితో పంచుకున్నారు. కేవలం భార్యా భర్తలకే కాకుండా కుటుంబ సభ్యులందరిలో నూతనోత్సాహం నింపింది. నిర్వాహకులు కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ప్రతి యొక్క జంటకు పూలమాలలు వస్త్రాలను మరియు జ్ఞాపికను అందజేసారు. వారిలో కూడా సంతృప్తికరమైన ఆనందం కనిపించింది. నిజంగా మేము చాలా సంతృప్తి చెందాము. మా తరుపున వచ్చిన మా అధ్యక్షులు, మా భక్తులు కూడా సంతోషించారు. వీరశైవ లింగాయత సమాజమములు నాగోల్ , మలక్ పేట్, మీర్ పేట్, ఆల్విన్ కాలనీ, రామంతాపూర్, ముషీరాబాద్ సమాజమముల సంయుక్త కార్యాచరణ ఫలించింది. ఆ సమాజమముల పెద్దలకు కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరున అభినందలు విశేషంగా కృషి చేసి ప్రధాన భూమిక పోషించిన పెద్దలు వాలి బసవరాజ్ , కోట గుండప్ప ,బండపల్లి శివశరణప్ప ,చింది బద్రినాథ్ గారికి, సిందనకేరి సతీష్ గారికి, పసారం శ్రీనివాస్ గారికి, శెట్టి విజయ్ కుమార్ ,మటికే గౌరీశంకర్ ,కోటేడి వీరేందర్ ,శివకుమార్ గారికి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు..

## సీపీఐ సరూర్ మండల సమితి ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని గోడ పత్రిక విడుదల




ఎల్బీనగర్/ నగర నిజం: ఆపరేషన్ కగార్ ను ఆపాలని డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ చౌరస్తా లో గోడ పత్రికను విడుదల చేయడం జరిగినది. మంగళవారం నాడు ఇందిరా పార్క్ లో ఏర్పాటు చేసిన మహా ధర్నాను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ సరూర్నగర్ మండల కార్యదర్శి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా మంగళవారం 17 వ తేదీ నాడు ఇందిరా పార్క్ లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ దేశంలో మావోయిస్టులను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని, చర్చలు జరపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, ఇతర దేశాలతో చర్చలు జరపడానికి సిద్దమైన ప్రభుత్వం, స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను అంతంచేయడానికి పూనుకుందని ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడానికి పర్యావరణంను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ఎండి ఫైమీద సిపిఐ సరూర్నగర్ మండల సహాయ కార్యదర్శి బోయపల్లి రాములు గౌడ్, సిపిఐ నాయకులు లింగయ్య గౌడ్, యాదయ్య నర్సింగ్ నాగరాజు, ఎల్లయ్య మదిలేటి పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం
## యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్

మాల్, 17 జూన్ 2025 (నగర నిజం):మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని బేడ బుడగ జంగాల కాలనీలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ.1,00,000/-ల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ, బేడ బుడగ జంగాల కులస్తులకు భవిష్యత్తులో అండగా ఉండి, మాల్ గ్రామ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్, బేడ బుడగ జంగాల సంగం అధ్యక్షుడు కడమంచి రాజు, ఉపాధ్యక్షులు ఆనరాశి రాజు, ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్, కార్యదర్శి ఆనరాశి మురళి, యూత్ అధ్యక్షుడు ఇప్ప అంజి, ఉపాధ్యక్షులు మోతే రమేశు, మిరియాల కృష్ణ, మిరియాల రమేష్, కడమంచి జంగయ్య, కడమంచి యాదగిరి, నిదాన కవి శివ, ఇప్ప కృష్ణ, ఇప్ప రామాంజనేయులు, ఇప్ప మహేందర్, మోతే కృష్ణ, మిర్యాల గోపి, ఇప్ప శివ, కడమంచి శివశంకర్, కడమంచి వినయ్, ఆనరాశి అజయ్, ఇప్ప అంజి స్వరాజ్, ఇప్ప రాజు, ఆనరాశి చందు, మోతే ఈశ్వర్, ఇప్ప సంజీవ తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



NN
NEWS
నగరనిజం

## ఆపరేషన్ కగారు పేరుతో కొనసాగుతున్న అత్యాకాండను వెంటనే ఆపాలి : బొడ్డుపల్లి కృష్ణ




నాగోల్ / నగర నిజం : ఆపరేషన్ కగారు పేరుతో కొనసాగుతున్న అత్యాకాండను వెంటనే ఆపాలి, మోడీ ప్రభుత్వం కాల్పులు విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలి. దేశంలో దేశ ప్రజలైన మావోయిస్టులను నక్సలైట్లను హతమార్చుడానికి అత్యంత క్రూరంగా పాశవీకంగా అమానవీయంగా ఫాసిజం తల దన్నేవిధంగా పాలన సాగిస్తున్న నేటి ప్రభుత్వాలకు వ్యతిరేక తెలంగాణలోని 5 వామపక్ష పార్టీలు ధర్నా చౌక్ ఇందిరాపార్క్ వద్ద హైదరాబాద్ లో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగానే 17వ తేదీ మంగళవారం నాడు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సోమవారం నాడు నాగోల్ లోని ప్రజాసంఘాల కార్యాలయం ఎస్ ఏ డాంగే భవన్ లో గోడ పత్రికను ఆవిష్కరిండం జరిగింది. ఈ కార్యక్రమానికి దండు నిరంజన్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు నాయకత్వం వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు రాష్ట్ర ప్రజాసంఘాల సబ్ కమిటీ సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. దేశంలో ఇంత దారుణమైన చర్యలు ఎప్పుడూ చూడలేదని వారు పాటించే హిందూ ధర్మ ఆచారం ప్రకారం కూడా వారి శవాలను భౌతిక గాయాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా చెత్తను తగలబెట్టి నట్టుగా మృతదేహాలను తగలబెట్టడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. అందుకు తగిన మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని తెలియజేశారు. మంగళవారం నాడు జరిగే మహాధారణలో ప్రజాస్వామ్య శక్తులు లౌకికవాదులు మేధావులు విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వంపై మన నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ. సైదారావు, ఎండి .అక్బర్, జయ, కే. సాయిలు, వి. రాములు తదితరులు పాల్గొన్నారు.